క్లుప్తంగా

అప్పంపల్లిని రెవెన్యూ గ్రామంగా మార్చాలి

మరికల్: మండలంలోని అప్పంపల్లిని రెవెన్యూ గ్రామంగా మార్చాలని బీజేపీ మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం వారు విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మండలాలు, గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి కొత్త రెవెన్యూ గ్రామాలను చేయడంలో విఫలమయిందన్నారు. అప్పంపల్లి రెవెన్యూ గ్రామం కాకపోవడంతో తమ గ్రామానికి చెందిన భూములు మరికల్, మాధవరం, మందిపల్లి, ధన్వాడ, రాంకిష్టాయపల్లి, కిష్టాపూర్ రెవెన్యూ గ్రామాల పరిధిలో ఉండటం వల్ల ఇబ్బందులు పడుతున్నట్లు వాపోయారు. ఎమ్మెల్యే స్పందించి రెవెన్యూ గ్రామంగా మార్చడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

జానపద కళలను కాపాడుకోవాలి

మరికల్: అంతరించిపోతున్న జానపద కళలను కాపాడుకునేందుకు కళాకారులు ముందుకు రావాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలోనే కాకుండా కర్ణాటక, మహారాష్ట్రలో కూడా తెలుగు మాట్లాడే వారికి జానపద కళలను పరిచయం చేయాలన్నారు. అందుకోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలన్నారు. కళలను కాపాడుకోవాలన్న లక్ష్యంతోనే జానపద కళాకారుల సంఘంను ఏర్పాటు చేసుకున్నట్లు వివరించారు.

21న సర్వసభ్య సమావేశం

నారాయణపేట రూరల్ : మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 21న నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశానికి ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని వివరించారు. మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలన్నారు. అధికారులు వెంటనే మండల పరిషత్ కార్యాలయంలో నివేదికలు అందించాలని కోరారు.

సంతాపం

నారాయణపేట రూరల్ : మండలంలోని కొల్లంపల్లి గ్రామంలో ఒకే రోజు ఇద్దరు మృతి చెందడంతో విశాద ఛాయలు అలముకున్నాయి. గ్రామానికి చెందిన మండల మహిళా సమాఖ్య సహ కార్యదర్శి, గ్రామ తొలి మహిళా సంఘం అధ్యక్షురాలు, ప్రాథమిక పాఠశాల మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకురాలు బారు కొండమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. అదేవిధంగా విశ్రాంత పోస్టు మాస్టర్ సుంకరి నాగభూషణం సైతం చనిపోయారు. గ్రామంలో చక్కడి పరిచయాలు ఉన్న వ్యక్తులు మరణించడం పట్ల సర్పంచ్ సాయిరెడ్డి, ఎంపీటీసీ దామోదర్‌రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ గౌస్, మాజీ ఎంపీటీసీ జనార్దన్‌గౌడ్, పాఠశాల హెచ్‌ఎం సల్మాన్‌రాజ్ సంతాపం వ్యక్తం చేశారు. వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

అప్రమత్తతతో నివారణ

అమరచింత: వేసవిలో అప్రమత్తంగా ఉంటూ అగ్ని ప్రమాదాల నుంచి కాపాడుకోవాలని ఆత్మకూర్ ఫైర్ అధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. ఆత్మకూర్ పట్టణంలోని ఎల్‌పీజీ గ్యాస్ గోదాం, పెట్రోల్ బంక్‌లో మంగళవారం అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీకేజీ వాసన వస్తున్నప్పుడు అప్రమత్తంగా ఎలా వ్యవహరించాలి, ప్రమాదం నుంచి తమను తాము ఎలా కాపాడుకోవాలి అనే విషయాలపై ప్రయోగాత్మకంగా ప్రజలకు వివరించారు. పెట్రోల్ బంక్‌ల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అగ్ని మాపక వారోత్సవాల సందర్భంగా పట్టణాలు, గ్రామాల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అన్న విషయాలను వివరిస్తున్నామని తెలిపారు.

'వీఓఏల సమ్మెతో సంబంధం లేదు'

నారాయణపేట రూరల్ : వీఓఏల సమ్మెకు తమకు ఎలాంటి సంబంధం లేదని తెలంగాణ ఐకేపీ వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సమ్మె అవసరం లేదని నిర్ణయించారని, అన్ని జిల్లాల నాయకుల సమక్షంలో తీసుకున్న నిర్ణయానికి తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమను గుర్తించి రూ.3000 గౌరవ వేతనం ఇస్తున్నారని, పీఆర్సీ, స్త్రీనిధి ఇన్సెంటీవ్ సాధించుకున్నామని పేర్కొన్నారు. భవిష్యత్‌లో వేతనాలు పెంచుతారనే నమ్మకం సీఎంపై ఉందని చెప్పారు. ఏ ఒక్కరు వీఓఏల సమ్మెలో పాల్గొనడం లేదని తేల్చి చెప్పారు. జిల్లాలోని వీఓఏలు గుర్తించాలన్నారు.

సంపూర్ణ పారిశుధ్యమే లక్ష్యం

అమరచింత: ఆత్మకూర్ పట్టణంలోని అన్ని వార్డుల్లో పారిశుధ్య పనులను చేపడుతూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడే చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. కలెక్టర్, ఎమ్మెల్యే ఆదేశాలతో ప్రతి వార్డును సంపూర్ణంగా పారిశుధ్యం గల వార్డుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రతి వార్డులో ఐదు రోజుల పాటు పారిశుధ్య కార్మికులతో పరిసరాలను పరిశుభ్రం చేయించే పనులు చేపడుతున్నామని తెలిపారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

● ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి


పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మాగనూర్: గ్రామాల అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పర్మన్‌దొడ్డిలో రూ. 22 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పట్టణాలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. అందులో భాగంగానే చిన్న గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. గ్రామంలో నూతన పంచాయతీ భవనం త్వరగతిన నిర్మించి అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటయ్య, ఉపసర్పంచ్ వెంకటప్ప, మాగనూర్ సర్పంచ్ రాజు, మండల రైతు సమన్వయ కమిటీ సభ్యులు మధుసూదన్‌రెడ్డి, గ్రామస్తులు అజయ్, పంచాయతీ కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

సహాయ నిధి చెక్కుల అందజేత

మక్తల్: సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మంగళవారం తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారు పద్మమ్మ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మైపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

మక్తల్: జక్లేర్‌లో పోతురాజు భూలక్ష్మమ్మ జాతర సందర్భంగా మంగళవారం జిల్లాస్థాయిలో రెండు ఎద్దుల గిరక పోటీలను మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. జాతర సందర్భంగా అమ్మవారికి అభిషేకం, అలంకరణ చేపట్టారు. ఎమ్మెల్యే పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ప్రశాంత్ రెడ్డి, మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ నర్సిములు, ఎంపీటీసీ పారిజాత, శ్రీనివాస్, నిర్వాహకులు బాలు, తదితరులు పాల్గొన్నారు.

నర్వ: పెద్దకడ్మూర్‌కు చెందిన గోపికి దివ్యాంగుల సంక్షేమ శాఖ నుంచి మంజూరైన రూ. 50వేల చెక్కును మంగళవారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, జెడ్పీవైస్‌చైర్‌పర్సన్ వనజ, జెడ్పీటీసీ సభ్యురాలు గౌనిజ్యోతి అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దివ్యాంగులకు ప్రభుత్వం ఎల్లవేళలా చేయుతనందిస్తుందన్నారు. మండల బీఆర్ఎస్ నాయకులు కిరణ్‌ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

రంజాన్ కిట్ల పంపిణీ


కిట్లు అందుకుంటున్న ముస్లింలు

కృష్ణా: రాష్ట్రంలోని పేద ముస్లింల అభివృద్ధికి తమ ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని జెడ్పీటీసీ సభ్యురాలు అంజనమ్మపాటిల్, ఎంపీపీ పూర్ణిమా పాటిల్ అన్నారు. మంగళవారం మండలంలోని 120 మంది పేద ముస్లింలకు ప్రభుత్వ తరఫున రంజాన్ కిట్‌లను అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వైపీ రమేష్, డీటీ సురేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజప్పగౌడ, సర్పంచ్ రాధ మహాదేవ్, కో ఆప్షన్ సభ్యుడు ఖాదర్, నాయకులు మోనేష్, వెంకటేష్, శంకర్‌నాయక్, సద్దాంహుసేన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య పరిష్కరించాలని వినతి


వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మరికల్: మండల కేంద్రంలోని కుర్వగేరిలో లోవోల్టేజీ సమస్యను పరిష్కారించాలని కాలనీవాసులు మంగళవారం ఏఈ రవికాంత్‌కు వినతి పత్రం అందజేశారు. కాలనీలో విద్యుత్ స్తంభాలు కూడా శిథిలావస్థకు చేరడంతో వాటి నుంచి ప్రమాదం పొంచివుందన్నారు. సింగిల్ ఫేజ్ కరెంటును తొలగించి దాని స్థానంలో త్రీఫేజ్ కరెంటును సరఫరా చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో ఇంట్లో టీవీలు, ఫ్రిజ్‌లు కాలిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రవి, రఘు, నాగరాజ్, భీమప్ప, సతీష్ పాల్గొన్నారు.

అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలి


అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ సుధామాధురి

ఊట్కూరు: అపరిచిత వ్యక్తులతో బాలికలు అప్రమత్తంగా ఉండాలని షీటీం ఎస్ఐ సుధామాధురి అన్నారు. మండలంలోని పులిమామిడి ఉన్నత పాఠశాలలో ఎస్పీ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మంగళవారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, చదువుపై శ్రద్ధ, నాయకత్వ లక్షణాలు, సెల్‌ఫోన్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శంకరయ్య, షీటీం సభ్యులు పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక చర్యలకు అడ్డాగా..


ప్రభుత్వ భూముల్లో అక్రమంగా చేపట్టిన మట్టి తరలింపు

కృష్ణా: నూతన మండలంగా మారిన కృష్ణాలో రోజు రోజుకు చట్టవ్యతిరేక కార్యకలాపాలు పెరిగిపోతున్నాయి. వ్యాపారం, ఆధ్యాత్మికతలకు నిలయంగా ఒకప్పుడు విలసిల్లిన ప్రాంతం నేడు కొందరి స్వార్థ ప్రయోజనాలు, అక్రమాలకు అడ్డాగా మారిపోతోంది. రాజకీయ నాయకులు, అధికారుల అండదండలతో మండలంలో పేకాట, మట్కా, అక్రమ మద్యం, భూకబ్జాలు పెరిగిపోతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ స్థలాల్లోనూ, చెరువుల్లోనూ కొందరు అక్రమంగా మట్టిని తరలించుకుపోతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని అంటున్నారు. స్థానికంగా ఉన్న కొందరు రాత్రిసమయాల్లో అక్రమంగా నదిలో నుంచి ఇసుక తరలిస్తున్నా బాధ్యులు ఎరుగనట్టు వ్యవహరిస్తున్నారని, అక్రమార్కులకు వత్తాసు పలుకుతూ జేబులు నింపుకుంటున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ దందా గ్రామస్థాయి నుంచి ఉన్నతస్థాయి అధికారుల వరకు ఎంతోకొంత ముట్టజెప్పుండడంతో సజావుగా సాగుతోందని అంటున్నారు. ఇటీవల ఇసుక విషయంలో కొందరు వీఆర్ఏలు డబ్బులు తీసుకున్న విషయంపై పెద్ద రచ్చ జరిగిందని, బహిరంగంగానే ఆరోపణలు చేసుకున్నారని అంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

మండలంలో జరుగుతున్న అక్రమాల విషయం మా దృష్టికి రాలేదు. ఎక్కడైనా ఇలాంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయి. ఎక్కడైనా ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

–విజయభాస్కర్, ఎస్ఐ, కృష్ణా

ప్రభుత్వ భూములను కాపాడాలి



మండలంలోని మెయిన్ రోడ్డు వెంబడి ఉన్న విలువైన ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అవసరం ఉంది. కొందరు అధికారులు ధనదాహంతో అక్రమార్కులకు ప్రభుత్వ భూముల్లో మట్టి తరలించేందుకు అనుమతులు ఇస్తున్నారు. విషయంపై ఇప్పటికే తహసీల్దార్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు.

– ఆంజనేయులు, హిందుపూర్

అక్రమాలను అరికట్టాలి



మండలంలో జరుగుతన్న చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టాలి. ఇక్కడి ప్రజలు ఎప్పటికప్పుడు చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై వ్యతిరేకత ప్రదర్శిస్తున్నా ఇతర ప్రాంతాలకు చెందిన వారితో కొందరు చేతులు కలిపి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఎటు చూసినా పేకాట, మట్కా, జూదం, బెట్టింగ్, నిషేధిత పదార్థాల తరలింపు జోరుగా సాగుతున్నాయి. ఇకనైనా అధికారులు వీటికి అడ్డుకట్టవేయాలి.

– కృష్ణా, గుడెబల్లూర్

ఎంపీఎల్ విజేతగా ట్రోఫీ ఫైటర్


ఎంపీఎల్ ట్రోఫీని అందుకున్న విజేతలు

మాగనూర్: మండల కేంద్రంలో మార్చి 22 నుంచి నిర్వహిస్తున్న మాగనూర్ ప్రీమియర్ లీగ్ (ఎంపీఎల్) విజేతగా ట్రోఫీ ఫైటర్ జట్టు నిలిచింది. ఈ మేరకు మంగళవారం ఎన్ఎస్ లోకల్ టైగర్ జట్టుపై ఫైనల్లో విజయం సాధించింది. ఈ సందర్భంగా విజేతలకు రూ. 80 వేలు, రన్నరప్‌కు రూ.40 వేలను అందజేశారు. నిర్వాహకులు కృష్ణ మాట్లాడుతూ.. క్రీడల్లో యువత రాణించడమే లక్ష్యంగా ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించామన్నారు. టోర్నీలో మొత్తం పది జట్లు పాల్గొన్నాయని వివరించారు. టోర్నీకి మంచి ఆదరణ వచ్చిందని వచ్చే ఏడాది ఎంపీఎల్ రెండో సీజన్ ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు, మధుసూదన్‌రెడ్డి, వాకిటి వాబయ్య, చెన్నప్ప, రాము, నవీన్, రీత్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు అండగా ప్రభుత్వం

నర్వ: ప్రభుత్వం మైనార్టీలకు అండగా నిలుస్తోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మైనార్టీలకు ప్రభుత్వం ఇఫ్తార్ ఏర్పాటు కోసం అందించిన రూ. 50 వేల చెక్కును తహసీల్దార్ దయాకర్‌రెడ్డి అందించిన సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో రైతు సమితి కోఆర్డినేటర్ మండ్ల చిన్నయ్య, నాయకులు దండు అయ్యప్ప, శంకర్ మైనార్టీ నాయకులు సాహెబ్‌హుసేన్, తదితరులున్నారు.



కూలి రేట్లు పెంచాలి



నారాయణపేట రూరల్ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు గిట్టుబాటు అయ్యే విధంగా కూలి రేట్లు పెంచాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు. మండలంలోని అప్పక్‌పల్లిలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఉపాధి హామీని నిర్వీర్యం చేసే చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, పెండింగ్ వేతనాలు అందించి, మేటీలకు పారితోషికం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రాజు, నర్సింహారెడ్డి, తిమ్మప్ప, రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

మారెమ్మవ్వ ఆలయానికి విరాళం


విరాళం అందజేస్తున్న నాగరాజ్‌గౌడ్

మాగనూర్: మండల కేంద్రంలోని నల్లగట్టు వద్ద వెలసిన మారెమ్మవ్వ దేవాలయ పునఃనిర్మాణం పనుల నిమిత్తం కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షుడు కేశం నాగరాజ్‌గౌడ్ రూ. 25 వేలు విరాళాన్ని కమిటీ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుడు వాకిటి వెంకటయ్య మాట్లాడుతూ.. మూడు రాష్ట్రాల ప్రజల పూజలు అందుకొంటున్న దేవత మరెమ్మవ్వ అని అన్నారు. ప్రతి మంగళవారం వందల సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకొంటున్నారని వివరించారు. ఆలయ పునఃనిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఆనంద్‌గౌడ్, పూంజనూర్ ఆంజనేయులు, గోవర్ధన్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు నర్సింహులు, అయ్యుబ్ ఖాన్, చక్రపాణిరెడ్డి, అరుణ్‌కుమార్, మహేందర్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

నర్సరీని పరిశీలించిన అధికారులు

ఊట్కూరు: మండలంలోని మొగ్దుంపూర్, బిజ్వార్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీని మంగళవారం డీఆర్‌డీఓ గోపాల్ పరిశీలించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బిజ్వార్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లను పరిశీలించారు. లబ్ధిదారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నిర్మల, ఈసీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారమే ధ్యేయం'


పైప్‌లైన్ పనులు ప్రారంభిస్తున్న వర్కటం జగన్నాథ్‌రెడ్డి

మాగనూర్: మండలంలోని వర్కూర్‌లో వీజేఆర్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి తాగునీటి పైప్‌లైన్, బోరు ఏర్పాటుకు మంగళవారం భూమిపూజ నిర్వహించారు.ఇటీవల పల్లె పల్లెకు యాత్రలో భాగంగా గ్రామంలో పర్యటించగా తాగునీటి సమస్య ఉందని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆయన స్పందించి సమస్య పరిష్కారం కోసం గ్రామ సమీపంలోని పెద్ద వాగులో బోరు వేయించి తాగు నీరు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు మంగళవారం పైపులు తీసుకు రావడంతో పాటు వాగులో బోరు ఏర్పాటు కోసం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవికాలం కావడంతో గ్రామంలో నీటి ఎద్దడి ఏర్పడిందని, ముఖ్యంగా గ్రామంలో వచ్చే నెలలో బీరప్ప ఉత్సవాలు ఉండటంతో నీటి సమస్య మరింత తీవ్రంగా అయ్యే అవకాశం ఉంటుందని తెలపడటంతో చర్యలు తీసుకున్నామన్నారు. రెండు కిలో మీటర్ల దూరం నుంచి పైపులైన్ ఏర్పాటు చేసి నీటిని అందిచనున్నట్లు వివరించారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారమే ధ్యేయమన్నారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ తిప్పయ్య, ఉపసర్పంచ్ కృష్ణయ్య, రాము, నర్సింహ, లింగప్ప, అశోక్ పాల్గొన్నారు.

క్రీడాకారుడికి సన్మానం



మాగనూర్: మండలంలోని కొత్తపల్లికి చెందిన జనార్దన్ ఇటీవల రాష్ట్ర స్థాయి అండర్–20 అథ్లెటిక్స్ హై జంప్‌లో మొదటి స్థానంలో నిలిచి బంగారు పథకం సాధించడంతో గ్రామస్తులు మంగళవారం అతడిని ఘనంగా సన్మానించారు. సర్పంచ్ తిమ్మప్ప మాట్లాడుతూ.. ఈ విద్యార్థి నిరుపేద కుటుంబం నుంచి వచ్చాడని ఇప్పటి వరకు మూడు సార్లు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో పాల్గొని మూడు బంగారు పథకాలు సాధించాడని వివరించారు. యువకుడికి ఆర్థికంగా అండగా నిలిచి ఉన్నతస్థాయికి సన్నద్ధ మయ్యేందుకు సహకరించాలన్నారు. ఉపసర్పంచ్ అంజమ్మ, గ్రామస్తులు కలప్పచారీ, సంజీవ్, వెంకటేష్, అశోక్, శంకర్, నర్సింగప్ప, రవి, అంజనేయులు, భీమ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎఫ్‌ఎల్‌ఎన్ పరీక్షలు


పరీక్షలను పరిశీలిస్తున్న అధికారులు

మరికల్: మండలంలోని కన్మనూర్, చిత్తనూర్, ఎక్లాస్‌పూర్ ప్రాథమిక పాఠశాల్లో విద్యార్థులకు ఎఫ్‌ఎల్‌ఎన్ పరీక్షలు మంగళవారం నిర్వహించారు. 3 నుంచి 5 తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఈ పరీక్షలను నోడల్ ఆఫీసర్ రామలింగం పరిశీలించారు. విద్యార్థులు తమ సామర్థ్యాలను పెంచుకోవడం కోసం ఇవి ఎంతో దోహదపడతాయన్నారు. సీఆర్పీ శివకుమార్, సదన్‌రావు, గణేష్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న పరీక్షలను మంగళవారం ఎంఈఓ వెంకటయ్య పరిశీలించారు. మూల్యాంకనం పూర్తి రిపోర్టులను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, శ్రీవిద్య, ఉపాధ్యాయులు సునీత, వెంకటప్ప, గోవర్ధన్‌రెడ్డి, లీ యాకత్ పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో మంగళవారం 3 నుంచి 5వ తరగతి విద్యార్థులకు తెలుగు, కన్నడ, ఇంగ్లీష్, గణితం పరీక్షలు నిర్వహించారు. ఎఫ్‌ఎల్‌ఎస్ ఎంఎన్ఓ రాజేశ్వర్, ఎఫ్‌ఎల్‌ఎస్ సీఎన్ఓ నిజాముద్దీన్‌లు పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అన్ని చోట్లు పరీక్షలు ప్రశాంత కొనసాగాయన్నారు. సీఆర్పీలు అమీన్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

సమ్మె బాటలో వీఓఏలు


మాగనూర్‌లో..


మద్దూర్‌లో..


మక్తల్‌లో సమ్మె చేపట్టిన వీఓఏలు

మక్తల్: తమ సమస్యలను పరిష్కరించాలని మంగళవారం పట్టణంలో వీఓఏలు దీక్షలు చేపట్టారు. కనీస వేతనం అందజేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాలయ్య, రాంరెడ్డి, రాజు, రాము, సంతోష్, రాధమ్మ, రాంచంద్రయ్య, విజయలక్ష్మి పాల్గొన్నారు.

మాగనూర్: కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ఐకేపీ వీఓఏల సంఘం పిలుపు మేరకు మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. సంఘం మండల అధ్యక్షుడు పూంజనూర్ బాబు మాట్లాడుతూ.. 20 ఏళ్లుగా మహిళా సంఘాల సహాయకులుగా పనిచేస్తున్నామని అందుకు అనుగుణంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి విష్ణు, కోశాధికారి రఘు, మారుతి, వరలక్ష్మి, మహేశ్వరమ్మ, రవి, వెంకటమ్మ, భాగ్యమ్మ, పావని, కరెప్ప పాల్గొన్నారు.

మద్దూరు: మండల వీఓఏలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం సమ్మె చేపట్టారు. సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు మద్దతు పలికారు. ప్రజాపంథా కార్యదర్శి నర్సిములు మాట్లాడుతూ..20 ఏళ్లుగా మహిళా సంఘాలకు రుణాల మంజూరు, రికవరీ తదితర పనులు చేస్తున్న వీఓఏలను కూడా సెర్ప్ సంస్థ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. సమ్మెలో వీఓఏల సంఘం నాయకులు బుగ్గప్ప, లక్ష్మణ్‌నాయక్, శ్రీనివాస్, లాలప్ప, పురుషోత్తం, మల్లేష్, నరహరి, కన్యప చోటుమియా, శంకరయ్య, రమాదేవి, శ్యామమ్మ పాల్గొన్నారు.